భలే కవలలు

చేగొండి రామజోగయ్య

తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తం – కాదు, మన్మథ ముహూర్తంలో, బెడ్‌రూమ్‌లో కాలం స్తంభించిపోయింది – భార్యాభర్తలైన రాంబాబు, జయ ఏకశరీరులై, శృంగార సామ్రాజ్యాన్ని ఏలుతున్న వేళ – సంపూర్ణమైన, సంతృప్తితో, రాసక్రీడ ముగిసింది. రాంబాబు ప్రణయ శిఖరాన్ని అధిరోహించిన విజయగర్వంతో ఉండగా, భార్య జయ తాననుకొన్నది సాధించడానికి, ఇదే సమయమని నిశ్చయించుకొంది.



''ఏమండీ...'' అని గోముగా పిలిచి, ''ఊ'' అన్నాక, ''నేనిప్పుడు మీకు సైన్సు నేర్పాలి'' అంది.

తను 'ఎమ్మెస్సీ జెనెటిక్సు' చేసిందని తెలుసు గనుక సమయోచితంగా భార్య ఏవో మధురమైన విషయాలు చెప్తుందని ఆశించాడు రాంబాబు. కాని అలాంటి ఆశల మీద నీళ్ళు జల్లుతూ, ''నేనిప్పుడు చెప్పబోయేది, రాత్రి జరిగిన సంవాదానికి కొనసాగింపే! నా చెల్లెలు విజయ యొక్క దాంపత్యాన్ని బాగుచేయడానికి మనం చేయాల్సిన 'ఉపవాసవ్రతం' యొక్క అవసరాన్ని బలపరిచే అదనపు సమాచారమే'' అని బాంబు పేల్చింది, తెలుగు టీవీ సీరియల్ భాషలో.

''మైగాడ్! నా ముద్దుల పెళ్ళాం, తన పిచ్చి ఆలోచనలు ఇంకా మానుకోలేదన్నమాట – నన్ను ఒప్పించడానికే మళ్ళీ ప్రయ త్నం మొదలుపెట్టిందన్నమాట'' అని మనసులోనే వాపోయాడు. గతరాత్రి ఇద్దరి మధ్యన జరిగిన సంవాదమో, వివాదమో, ఏమి టో తెలుసుకోవాలంటే, కొన్ని గంటలు వెనక్కి వెళ్ళాలి.

రాత్రి పదకొండు గంటల వరకు జయ టీవీ వీక్షణం సాగించి, అసహనంగా బెడ్‌రూమ్‌లో పడుకొని ఎదురుచూస్తున్న రాంబాబు పక్కలోకి చేరింది – మరుక్షణమే మరులుగొల్పేలా అతన్ని మెత్తగా హత్తుకొంటూ ''ఏమండీ – మీరు నాకో చిన్న సాయం చేయాలి'' అని గారాలు పోయింది. మెత్తదనాన్ని ఆస్వాదిస్తున్న మైకంలో, ''మీరజాలగలనా, నీ ఆనతిని'' అని రాగం తీశాడు. అంతలోనే ఏదో అనుమానం వచ్చి ''అసలేంటి కథ'' అని అడిగాడు.

''రేపు మా చెల్లెలు విజయ వస్తోంది మనింటికి'' మెల్లగా

చెప్పింది.

రాంబాబుకి విజయ తెలుసు – తన భార్య 'జయ', 'విజయ'లు కవల పిల్లలు – ఇద్దరిలో కొన్ని నిమిషాల పెద్దదైన జయతో రాంబాబు పెళ్ళయిన ముహూర్తంలోనే, చిన్నది విజయకు సోంబాబుతో పెళ్ళయింది – పెళ్ళిలో మాత్రమే, విజయను రాంబాబు చూశాడు.

'అరే! ముమ్మూర్తులా నా పెళ్ళాంలానే ఉందే' అని ఆశ్చర్యపోయి, వెంటనే 'ఎప్పుడైనా తారమారయ్యే ప్రమాదం, ప్రమోదం ఉందిరా, నాయనోయ్' – అని కొంటెగా మనసులోనే అనుకున్నాడు. కాని, అటువంటి ప్రమాదానికే అవకాశం లేకుండా, ఇరు జంటలు పెళ్ళయిన రాత్రే వేర్వేరు ప్రాంతాల్లోని, 'అత్తవారిళ్ళ'కు సాగనంపబడ్డారు. కాబట్టి రాంబాబుకి మరదలు విజయని, బాగా చూడ్డానికి గాని, మాట్లాడటానికి గాని, తన మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడానికి గాని, అవకాశం సంభవించలేదు.

పెళ్ళయిన తర్వాత ఈ మూడు నెలలూ మూడు రోజులుగా గడిచిపోయాయి రాంబాబుకు! విజయ ఎప్పుడూ పెద్దగా జ్ఞాపకం రాలేదు – తన సంసారం మూడు రాత్రులు ఆరు మధురానుభవాలుగా హాయిగా సాగిపోయినందువలన! అయినా ఇప్పుడు విజయ వస్తోందంటే ఏదో, ఎందుకో తెలియని ఆనందం కలిగింది!

అయినా పైకేమీ తేలకుండా 'ఒకే, రానీయ్ – గెస్టురూంలో ఉంచుదాం' అన్నాడు దర్జాగా.

''అలా కాదండీ! మా చెల్లెలు ఉన్నన్నాళ్ళూ మీరే గెస్టురూమ్‌లో, ఒక్కరే పడుకోవాలి'' – 'ఒక్కరే' అన్న మాటను బాగా నొక్కి పలికింది జయ దృఢంగా!

'అలా ఎందుకు?' అని పిచ్చి చూపులు చూస్తున్న మొగుడిమీద జాలి కలిగి, ''అబ్బే, కొద్దిరోజులేనండి – నాకోసం, మీరు నిగ్రహించుకోవాలి మరి! అన్నట్టు అది ఉన్నన్నాళ్ళు మనం వేర్వేరు గదుల్లో పడుకోవడమే కాదు రాత్రుళ్ళు – పగలంతా 'ఉప్పు – నిప్పు'లా కాట్లాడుకుంటూ ఉండాలి. ఏమైనా, మన మధ్యన 'అది', ఏదీ, 'అది' లేనట్లే ఉండాలి – అర్థమయిందా'' అని రెట్టించింది. ఆ వెంటనే ''ఏమండీ నాకోసం,- నా చెల్లెలి కాపురం బాగుచేసే సత్కార్యంకోసం, కొద్ది రోజులు 'ఉపవాసం' చేయలేరా? నా బంగారుకొండ కదా'' అని ఉబ్బు మంత్రం కూడా వేసింది.

రాంబాబుకి విషయం సాంతం కాదుగాని కొంత అర్థమైంది. 'అది' లేకుండా ఉండాలని, నాలుగు రోజులు 'ఉపవాసం' చేయమంటోందని, అవగతమైంది. దాంతో సహజంగానే తిక్కరేగింది. ఇంకేమీ వివరాలడక్కుండానే విజయ సంసారం బాగైపోవడానికి, జయ చేయమంటున్న 'ఉపవాస వ్రతానికి' మధ్యనున్న లింకేమిటో అర్థం కాకపోయినా, ''నో – నో – కుదర్దు'' అని గట్టిగా అరిచేశాడు. ఎప్పుడూ లేనిది భర్త రాంబాబు అలా అరిచేసరికి, జయకి కోపం అరికాలిలో మొదలై నెత్తికెక్కింది.

''ఛీ పాడు! నాలుగు రోజులుండబట్టలేని మాయదారి యావ'' అని గొణుక్కుంటూ అటు తిరిగి పడుకొంది. రాంబాబు కూడా బెట్టుగానే దూరం జరిగి పడుకొన్నాడు!

కొన్ని గంటలు గడవగానే, ఎవరు ముందు 'చొరవ' చూపారో తెలియదు గాని, తెల్లవారుజామున, మన్మథ ముహూర్తంలో 'కలయిక' రసవత్తరంగా జరిగింది. పిదప, ముందే చెప్పుకున్నట్లుగా జయ 'సైన్సుపాఠం' చెప్పడానికి సంసిద్ధురాలైంది.

''పిల్లలెలా పుడతారో తెలుసా?'' అచ్చు మాస్టారు శిష్యుణ్ణి అడిగినట్టు ప్రశ్నించింది. సీరియస్‌గా.

అది విని ఫక్కున నవ్వాడు రాంబాబు. జయ ఉరిమి చూస్తుంటే తమాయించుకుని, ''ఇది ఈరోజుల్లో చిన్నపిల్లలకి కూడా తెలుసునోయ్! మగాడు ఆడది ప్రణయోత్సాహంతో, బట్టలు... పరిత్యజించి....''

''ఛీ! మీ బూతు ధోరణి, పిచ్చి కవిత్వం వద్దు. నేను సైంటిఫిక్‌గా చెప్తా వినండి. స్త్రీలో ప్రతి ఋతుచక్రానికి ఒక అండం విడుదలవుతుంది సాధారణంగా – 'ఫెర్టిలైజ్ డేస్'లో. దాంపత్యంలో పాల్గొన్నప్పుడు, స్ఖలించబడిన వీర్యంలోని వీర్యకణాల్లో కేవలం ఒకటి స్త్రీ యొక్క అండంతో కలయిక పొందుతుంది. ఇలా ప్రతిసారీ జరగాలని లేదనుకోండి – ఆవిధంగా వీర్యకణంతో కలయిక పొందిన అండాన్ని 'ఫెర్టిలైజ్డ్ ఓవమ్' అంటారు. ఈ ఫలదీకరణ చెందిన ఓవమ్ 'పిండం'గా మారుతుంది. ఈ ప్రక్రియనే, స్త్రీ గర్భవతి అవటం అంటారు. పిండం క్రమేణా ఎదిగి తొమ్మిది నెలలకి, సంపూర్ణ శిశువుగా మారుతుంది. ప్రసవం ద్వారా ఈ ప్రపంచంలోకి, ఆడబిడ్డో, మగబిడ్డో వస్తుందన్నమాట! ఇదీ పిల్లలు పుట్టటమంటే – అర్థమయిందా?'' అని రెట్టించింది జయ.

రాంబాబు, నిజమైన విజ్ఞాన తృష్ణ ఉన్న విద్యార్థిలా అడిగాడు. తన భార్య కవల పిల్లల్లో ఒక్కతె అని జ్ఞాపకం వచ్చి ''మరి కవల పిల్లలెలా పుడతారు?''

''గుడ్ క్వశ్చన్ నాథా! నేనూ అదే చెప్తామనుకొంటున్నాను. వీర్యకణంతో సంయోగం చెందిన అండం ఫలదీకరణ పొంది 'ఫెర్టిలైజ్డ్ ఓవమ్'గా మారుతుందని చెప్పుకున్నాం కదా! అయితే, ఒక్కోసారి ఆ ఫెర్టిలైజ్డ్ ఓవమ్ రెండుగా చీలి, రెండు పిండాలుగా రూపొందుతుంది. రెండు పిండాలు, రెండు శిశువులుగా పరిణామం చెంది, ఇద్దరూ మగపిల్లలు లేదా ఇద్దరూ ఆడపిల్లలు లేదా ఒక ఆడపిల్ల ఒక మగపిల్లవాడుగా జన్మిస్తారు కొద్దిక్షణాల తేడాలో. అన్నట్టు ఫెర్టిలైజ్డ్ ఓవమ్ రెండుకన్నా ఎక్కువగా చీలితే ఆ సంఖ్యను బట్టి ఒకే కాన్పులో ముగ్గురు, నలుగురు జన్మిస్తారు. ఒకే ఫర్టిలైజ్డ్ ఓవమ్ ద్వారా కవల పిల్లలు పుడితే వాళ్ళని, 'మోనో జైగోటిక్ ట్విన్స్' అంటారు. గర్భంలో ఉన్నప్పుడు ఈ కవలలకి ఒకే 'మాయ' ఉంటుంది. బొడ్డు తాళ్ళు మాత్రం చెరోటి ఉంటాయి. ఇలాటి కవలలు సాధారణంగా ఒకే రూపురేఖలు కలిగి ఉంటారు. దాదాపుగా ఒకే డి.యన్.ఏ. ఉంటుంది. కాబట్టి ఒకేవిధమైన మానసిక శారీరక స్థితి, ఒకేరకమైన ప్రవృత్తి, ప్రవర్తన కలిగి ఉంటారు. చిన్నప్పుడే ఇద్దర్నీ వేరుచేసి, వేరువేరుగా పెంచినా, అదేవిధంగా ఉంటారు. పెంపకాన్ని బట్టి కొంత ప్రవర్తనలో తేడాలుండొచ్చనుకోండి.''

''మరి సినిమాల్లో చూపిస్తారే, ఒకడిని కొడితే రెండోవాడికి కూడా దెబ్బలు తగిలినట్టు, వాడి వంటిమీద కూడా వాతలు తేలినట్లు...''

''ఛ! అదంతా ట్రాష్! అలా జరగదు. సినిమాల్లో మాత్రమే జరుగుతుంది''.

రాంబాబుకి కవలల గురించి ఇంత సైన్సు తెలుసుకున్నాక, ఇంకా తెలుసుకోవాలన్న ఉత్సాహం వచ్చింది. ''మరి విజయ, నువ్వు కవలలు కదా, నువ్వు చెప్పిన ప్రకారం ఒకేవిధమైన ప్రవర్తన, ప్రవృత్తి ఉండాలి కదా, నేను విన్నదాని ప్రకారం...'' కొంచెం సంశయించాడు.

''మీరు విన్నది నిజమే! అందరి కవలల్లో ఉన్నట్లే మా ఇద్దరి మధ్య పరస్పరం ప్రేమానురాగాలు ఉన్నా, ప్రవర్తనలో ప్రవృత్తిలో చాలా భేదం ఉంది. నేను సౌమ్యంగా ఉంటాను కదా! తను బాగా దురుసు. చండీరాణి. హైస్కూల్లో చదివే రోజుల్లోనే ఎవడో ఈలవేస్తే గూబ పగలగొట్టింది. చిన్నప్పుడు, తోటి ఆడపిల్లలతో నేను అచ్చనగాయలు ఆడుకుంటుంటే, తను మగపిల్లలతో క్రికెట్, ఫుట్‌బాల్, ఆఖరికి కబాడీ కూడా ఆడేది. నేను లంగా వోణీలతో సంప్రదాయబద్ధంగా ఉంటే తను ప్యాంటు టీషర్టులే ధరించేది. కాలేజీలో నేను సైన్సు సబ్జెక్టు తీసుకుంటే విజయ నాన్నమాట కూడా కాదని ఆర్ట్స్ తీసుకుంది. తర్వాత ఎం.బి.ఏ. చేసింది. నేనంటే అంతరాంతరాల్లో ఇష్టమేగాని, తనకి తెలియకుండానే చిన్నప్పట్నుంచీ, ఒకవిధమైన పోటీతత్వం అలవర్చుకుంది. నాకన్నా తను భిన్నంగా, డిఫరెంట్‌గా వుండాలన్న తపన పెంచుకొంది. నాకు లభించిన ప్రతిదీ తను కూడా కావాలనుకొనేది. అది గుర్తించే నాన్న, అమ్మ ఏదైనా కొత్త వస్తువు తెస్తే, రెండు తేవడమే కాదు, ఒకటి ముందు దానికే ఇచ్చేవారు. లేకపోతే నానాగొడవ చేసేది. మీకో సంగతి తెలుసా? నాది ఫక్తు ఎరేంజ్‌డ్ మేరేజ్ కదా! నాన్న ఎంపిక చేసిన 'బడుద్ధాయి' చేతనే తలవంచుకొని, మూడు ముళ్ళు వేయించుకున్నాను కదా! విజయ అప్పటివరకు పెళ్ళి వద్దనేది – నా పెళ్ళి ముహూర్తం నిశ్చయం కాగానే, నాకన్నా ముందే తను పెళ్ళి చేసుకొని తీరాలని నిర్ణయించేసుకుంది. కొద్దిపాటి పరిచయం ఉన్న 'సోంబాబు'ని ఆకర్షించి పెళ్ళికొప్పించి, మన పెళ్ళికి మూడు రోజులకు ముందే రిజిస్ట్రారు ఆఫీసులో ప్రేమ



పెళ్ళి చేసుకుని, ఆ సోంబాబుతో సహా ఇంటికొచ్చింది. నాన్న ఇక చేసేదేమీ లేక, తనసెలాగో ఒప్పించి, మన పెళ్ళి ముహూర్తానికే వాళ్ళిద్దరి పెళ్ళి మళ్ళీ శాస్త్రోక్తంగా చేసి, తృప్తిపడ్డారు. ఈవిధంగా నేనూ, మా చెల్లెలు రూపురేఖల్లో ఒకటిగా ఉన్నా, ప్రవృత్తిలో, ప్రవర్తనలో చాలా డిఫరెంట్!''

''అలా ఎందుకు జరిగింది?'' అని కుతూహలంగా అడిగాడు.

''అదీ చెప్తాను. నేను ముందు చెప్పింది, 'మోనోజైగోటిక్ ట్విన్స్' గురించి. వాళ్ళు రూపురేఖల్లోనే కాదు ప్రవర్తనలోను ఒకటిగా ఉంటారు. కాని నేను విజయ 'డైజోగోటిక్ టిన్స్'లు – 'ఫ్రెటర్నల్ ట్విన్స్' అని కూడా అంటారులెండి. వీళ్ళలా జన్మిస్తారో చెప్తా, జాగ్రత్తగా వినండి. కొందరు స్త్రీలలో ఒకే ఋతుచక్రంలో ఒకటికి మించి అండాలు విడుదల అవుతాయి. అలా విడుదలైన అండాలు సంభోగ సమయంలో వేర్వేరు వీర్యకణాలతో కలయిక చెంది వేర్వేరుగా ఫలదీకరణ చెందుతాయి. ఇదివరకు చెప్పుకొన్నవిధంగానే ఆ ఫెర్టిలైజ్‌డ్ ఓవమ్‌లు వేర్వేరు పిండాలుగాను, తర్వాత శిశువులుగాను పరిణామం చెందుతాయి. అరుదుగా, కొంతమంది స్త్రీలలో ఒక ఋతుచక్రంలో విడుదలైన అండం ఫలదీకరణ చెందిన తర్వాత కొన్నాళ్ళకు ఇంకో అండం విడుదలై అదీ ఫలదీకరణ చెందుతుంది. పిండంగా మారుతుంది. దాదాపు ఒకే నెల తేడాలో తయారైన పిండాలు వేర్వేరు శిశువులుగా గర్భంలో ఎదుగుతాయి. ఈ శిశువులకు మాయ బొడ్డుతాళ్ళు వేరుగా ఉంటాయి. ప్రసవం మాత్రం ఒకేసారి జరుగుతుంది. కొన్ని నిమిషాల తేడాలోనే కవలలు జన్మిస్తారు. పిండాల వయసులో ఒక నెల తేడా ఉన్నా – రెండో శిశువు మాత్రం కొంచెం బలహీనంగా వుంటుంది. అండాలు; వాటిలో కలిసిన వీర్యకణాలు ఒకే విధమైనవైతే, కవలలు ఒకే రపురేఖల్లో ఉంటారు. లేకపోతే కొంచెం భిన్నంగా ఉంటారు. ఇలాంటి 'డైజోగోటిక్' కవలు ప్రవర్తనలో, ప్రవృత్తిలో 'మోనోజైగోటిక్' కవలలలా కాకుండా, కొంచెం భిన్నంగా వుంటారు. నేను, విజయ పది నిమిషాల వ్యత్యాసంలో పుట్టాం. నేను ముందుగా పుట్టాను. మేం డైజోగోటిక్ ట్విన్స్. అందుకే ప్రవర్తనలో, ప్రవృత్తిలో కొంచెం తేడా! పైగా చెల్లెలు పుట్టినప్పుడు కొంచెం బలహీనంగా వుండేదట. అందుకే దాన్ని పదేళ్ళు వచ్చేవరకు ఇంకో ఊళ్ళో అత్తయ్య పెంచింది. అమ్మ ఎంత సౌమ్యురాలో అత్తయ్య అంత కోపిష్టి, గయ్యాళి అని కూడా చెప్పవచ్చు. పదేళ్ళు వచ్చేవరకు తనే పెంచింది కదా చెల్లెలిని – పెంపకంలో తేడా వలన కూడా మా ప్రవర్తన, ప్రవృత్తులలో కొంచెం తేడాలొచ్చాయన్నమాట. అర్థమైందా?''

భార్య జయ ఎంతో తార్కికంగా చెప్పిన విషయాలన్నీ విన్న రాంబాబుకి ఎంతో ఆశ్చర్యం కలిగింది 'తనకింత విషయ పరిజ్ఞానం ఉందా' అని.

''ఇదంతా సరే. మీరిద్దరు 'డైజోగోటిక్ ట్విన్స్' అవడానికి, మనం విజయ ఉన్నన్ని రోజులు ఉపవాసం చేయడానికి మధ్యనున్న లింకేమిటో నాకర్థం కాదు జయా'' అన్నాడు.

''అదీ చెప్తాను. మనమైతే పెళ్ళయిన నాటినుంచి 'మూడు రాత్రులు ఆరు ఆటలు' అన్నవిధంగా రాసకేళిలలో నిండా మునిగి వున్నామా. విజయ సంసారం అందుకు విరుద్ధంగా ఉంది. కేవలం పోటీతత్వంతో పెళ్ళి చేసుకుంది గానీ, సంసారం చేయటంలేదని అమ్మ ద్వారా తెలిసింది. పాపం తనని ప్రేమించి పెళ్ళి చేసుకున్న సోంబాబు డిప్రెషన్‌లో మునిగిపోయున్నాడట! అందుకే విజయ మనతో ఉన్న నాలుగు రోజులు వేర్వేరు గదుల్లో రాత్రుళ్ళు పడుకుని, పగలు 'నిప్పు– ఉప్పు'లా దెబ్బలాడుకోవటం చూస్తే విజయలోని 'అక్కకన్నా డిఫరెంట్‌గా ఉండాన్న ఫోబియా' మేల్కొంటుంది. మన దగ్గరి నుంచి వెళ్ళిన వెంటనే సోంబాబుకి సంసార సుఖాన్ని చూపిస్తుంది. అయామ్ ష్యూర్! ఆ పుణ్యం మీకే దక్కుతుంది'' అని దృఢంగా పలికింది. రాంబాబుకిక అయిష్టంగానే 'సరేనోయ్' అనాల్సొచ్చింది.

తర్వాత మాగన్నుగా నిద్రపట్టిన రాంబాబుకి, ఏడు గంటల వరకు మెలకువ రాలేదు. అలవాటుగా పక్కన తడిమి చూస్తే జయ లేదు. దంతధావనం చేసుకుని, తల దువ్వుకుని మేడమీది గది

ఇటీవల ముంబయ్‌లోని ఓ క్లబ్‌లో సెలబ్రిటీ పార్టీ జరిగింది. పార్టీకి శిల్పాషెట్టి, చెల్లెలు షమితా షెట్టిలు ఇద్దరూ హాజరయ్యారు. ఎవరో షమిత వద్దకొచ్చి ఏంటీ మీరు ఇంకా పెళ్లి చేసుకోలేదు. బహుశా మీ అక్క చేసుకోలేదని మీరుకూడా చేసుకోలేదేమో అన్నారు. దానికి షమిత.. అలాంటిదేమీ లేదు. అక్క పెళ్లి చేసుకున్నాక పిల్లలు పుట్టట్లేదని నేను పెళ్లి చేసుకున్నాక కనడం మానుకోను కదా అన్నదట. అయినా నా వయసు అంత ముదిరిపోయినట్టు అనిపిస్తోందా మీ దృష్టిలో. పెళ్లి చేసుకోవడమనేది మనసును బట్టి వుంటుంది. వయసును బట్టికాదు అంటూ వేదాంతం కూడా చెప్పి వెళ్లిందిట పార్టీలోకి విసవిసా.

వయసుతో కాదు మనసుతో...

లోంచి కిందికి వెళ్ళేడు. డైనింగ్ టేబుల్ ముందు కూర్చుని కబుర్లాడుతున్న ఇద్దరు సుందరాంగులను చూశాడు. ఇద్దరికీ ముమ్మూర్తులా ఒకటే రూపం! కాదంటే, పేంటు షర్టు వేసుకున్నది మరదలు విజయ అని, చీర సింగారించుకున్నది తన భార్య జయ అని పోల్చుకోగలిగాడు.

''బావగారూ బాగున్నారా!'' సినిమా టైటిల్‌తో పలకరించేసరికి ఆనందపడిపోయాడు. ఆ మోడర్న్ డ్రస్సులో ఉబికి ఉబికి వున్న అవయవ సౌష్టవాన్ని చూసి మనసులోనే చొంగకార్చేడు. అయినా తమాయించుకుని ''యా. . యా..'' అంటు హాల్లో సోఫాలో కూలబడి న్యూస్‌పేపరు ముఖానికడ్డంపెట్టుకుని, మరదలివైపు దొంగచూపులు చూడసాగాడు.

ఇంతలో జయ ఉప్మా ప్లేటు తెచ్చి, ముందుంచింది. 'ఉప్పు–నిప్పు' అని కోడ్ వర్డ్ మెల్లగా అని కన్నుకొట్టింది. రాంబాబుకి తను చేయవలసిందేమిటో అర్థమైంది. ''నాకు ఉప్మా ఇష్టం లేదని తెలియదా'' అని కసురుకొన్నాడు. ప్లేటుని తోసేశాడు. నిజానికతనికి ఉప్మా అంటే చచ్చేంత ఇష్టం. పైగా జీడిపప్పు పలుకులు చాలా ఉండి ఊరిస్తున్నాయి.

''ఎవరికి తెలుసు'' అని పెడసరంగా జవాబిచ్చి, జయ జీడిపప్పుతో నిండిన ఉప్మా ప్లేటును తీసుకొని వెళ్ళిపోతుంటే, నిస్సహాయంగా వుండిపోయాడు. తర్వాత తెచ్చిచ్చిన కాఫీ సగమే తాగి వదిలేసి, దానికీ వంకలుపెట్టాడు. నిజానికి కాఫీ ఎప్పటిలా బాగానే వుంది. జయ కూడా మాటకి మాట చెప్పి నాటకం రక్తి కట్టించింది. రాంబాబు రుసరుసలాడుతూనే తయారై ఆఫీసుకు వెళ్ళిపోయాడు. రాత్రి లేటుగా ఇంటికి వచ్చాడు ధుమధుమలాడుతూ. భోజనమయ్యాక టీవీలో క్రికెట్ మేచ్ చూస్తుంటే, జయ వచ్చి చానల్ మార్చేసింది. కాసేపు ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలాయి. రాంబాబు ధుమధుమలాడుతూ గెస్టు రూమ్‌లోకి దూరిపోయి అక్కడే పడుకున్నాడు. ఇలా మిగిలిన మూడు రోజులు ప్రతి చిన్నవిషయానికి దెబ్బలాడుకుంటూ రాత్రిళ్ళు వేర్వేరు గదుల్లో పడుకున్నారు. ఇదంతా చూస్తున్న విజయ మౌనంగానే వుండిపోయింది గాని పైకేమీ అనలేదు. ఇద్దరికీ సర్దిచెప్పడానికి గాని, రాజీ చేయడానికి గాని ప్రయత్నించలేదు. అస్తమానూ ఏదో ఆలోచిస్తూ ఉండిపోయేది. అది చూసి జయ మనసులో సంతోషించింది. చిట్కా పనిచేస్తుందనుకొంది.

ఇక, ఆఖరి రాత్రి రాంబాబుకి కాళరాత్రయింది. పన్నెండు గంటలైనా నిద్రపట్టడం లేదు. ఆఖరికి 'అమ్మయ్య. ఇది చివరి రాత్రి. రేపు ఉదయం విజయ వెళ్ళిపోతుంది. ఇక నాకు మళ్ళీ స్వర్గద్వారాలు తెరుచుకుంటాయి' అని పదేపదే అనుకున్నాడు. దాంతో నిద్రపట్టింది. గాఢనిద్ర పట్టింది. మధురమైన కల వచ్చింది.

కాని నాకో బలహీనత ఉంది. అక్కకి దొరికిందేదైనా, నేను కూడా పొందాలని. నేనంటే నీకూ ఆకర్షణ ఉందని గ్రహించాక ఇలా సాహసించాను. ఇది అక్కయ్యకు ఎట్టి పరిస్థితుల్లోను తెలియకూడదు. ఇంకోసారి జరగకూడదు. జీవితంలో ఒకేసారి పొందదగ్గ అద్భుతమైన అనుభూతిగా, ఈ సంఘటనను భావిద్దాం. అక్కయ్య నిజంగా దేవత. తన ముందు మనం అల్పులం. సరే మరోసారి థేంక్స్

తను, జయ ఆకాశంలో తేలిపోతూ ఉన్నారు. ఒకరినొకరు గాఢాలింగనం చేసుకొని, కాసేపటికి ఒక ధవళ వర్ణ మేఘం ఎదురొచ్చి పలకరించింది. నన్ను పరుపుగా చేసుకొని మీ ప్రణయకలాపం సలిపి ధన్యురాలిని చేయండి అని అభ్యర్థించింది. సరేనని, దానిపై శయనించి ప్రణయక్రీడ సాగించారు. పరస్పరం ఆర్తితో చుంబించుకున్నారు. చేతుల్ని మాత్రం ఖాళీగా ఎందుకు ఉంచాలని రాంబాబు జయ శరీరంలోని ఎత్తుల్ని తడిమి పట్టుకొని బాగా మర్దించసాగాడు.

''ఊ...ఊ...'' అని తన్మయత్వం నిండిన స్త్రీ మూలుగు విని రాంబాబుకి మెలకువ వచ్చింది. ఈ లోకంలోకి వచ్చి కళ్ళు తెరిచి చూస్తే తననల్లుకుని ఉన్న స్త్రీ కనిపించింది.

''ఓహో! ఇది కలకాదు – భార్య జయ పక్కలోకి వచ్చింది. తను కూడా ఇక తాళలేక, ఈ ఆఖరి రాత్రి గడిచేదాకా ఆగే ఓపికలేక, చెల్లెలు గాఢనిద్రలో మునిగాక, తన పక్కలోకి దూరిందన్నమాట. ఇక తనకెందుకు అభ్యంతరం అనుకున్నాడు. అంతే ప్రణయోత్సాహం రెట్టింపయింది. ఇక మన్మధుడు వ్యవహారం మొత్తం తన చేతిలోకి తీసుకున్నాడు. స్పందన, ప్రతిస్పందనలోను, కొంతమేరకు సైజుల్లోను ఉన్న తేడాను గమనించనీయలేదు. కాలం స్తంభించిపోయింది. రెండు శరీరాలు ఒకటైనాయి. ఇద్దరికీ నోళ్ళు మూగబోయాయి. మాటల్లేకుండానే, శృంగారాంబుధిలో మునకలేస్తూ, తేలుతూ క్రీడించసాగారు. ఎంత సమయం గడిచిందో గాని, సంపూర్ణ తృప్తితో రెండు శరీరాలు విడిపోయాయి. ఇంకా ఆర్తి చల్లారక, ఒకర్నొకరు గట్టిగా హత్తుకున్నారు. ఆలింగనం నుంచి నెమ్మదిగా విడిపించుకుని, మంచం మీద నుంచి దిగి, మెల్లగా నైటీ వేసుకుంటున్న శృంగార మూర్తిని, తన్మయత్వంతో అరమోడ్పు కళ్ళతో చూస్తూ అన్నాడు రాంబాబు, హృదయపూర్వకంగా ''థేంక్యూ జయా'' అని.

''కాదు బావా నేను విజయను – నేనే థేంక్సు చెప్పాలి. స్త్రీ పురుషుల కలయికలో ఇంత మధురిమ ఉంటుందని తెలియజేసినందుకు నా కళ్ళిప్పుడు తెరుచుకున్నాయి. నా సంసారం బాగుపడ్డట్టే. ఇన్నాళ్ళూ దూరంగా ఉంచిన సోంబాబుని, ఇక దరికి తీసుకుంటాను. మీ ఇద్దరి కోరిక ఇదేనని నాకు తెల్సు. మీ దాంపత్య జీవితం హాయిగా ఉందనీ తెలుసు. కేవలం నాలో మార్పు తీసుకుని రావడం కోసం ఉప్పు– నిప్పులా నాటకమాడారని మొదటి రోజునే అర్థమైంది. ఇదంతా అక్కయ్య ఆలోచనేనని ఊహించాను. కాని నాకో బలహీనత ఉంది. అక్కకి దొరికిందేదైనా, నేను కూడా పొందాలని. నేనంటే నీకూ ఆకర్షణ ఉందని గ్రహించాక ఇలా సాహసించాను. ఇది అక్కయ్యకు ఎట్టి పరిస్థితుల్లోను తెలియకూడదు. ఇంకోసారి జరగకూడదు. జీవితంలో ఒకేసారి పొందదగ్గ అద్భుతమైన అనుభూతిగా, ఈ సంఘటనను భావిద్దాం. అక్కయ్య నిజంగా దేవత. తన ముందు మనం అల్పులం. సరే మరోసారి థేంక్స్'' అంటూ వెళ్ళిపోయింది.

రాంబాబు కాసేపు కొయ్యబారిపోయాడు. తర్వాత తేలుకుట్టిన దొంగలా ఉండిపోయాడు.

మర్నాడు పొద్దున వెళ్ళిపోయేటప్పుడు విజయ ఏమీ జరగనట్టు ''వస్తా బావా'' అని చెప్పి నిష్క్రమించింది రాంబాబు ఇంట్లోంచి.

వారం రోజుల తర్వాత జయ సంతోషంగా గంతులు వేసుకుంటూ వచ్చి, మన నాటకం ఫలించిందండి. ఉపవాస వ్రతం కూడా ఫలించిందండి. ఇదిగో విజయ ఉత్తరం రాసింది అంటూ ఉత్తరం ఇచ్చింది. అందులో విజయ నంగనాచిలా ఇలా రాసింది –

ప్రియమైన అక్కకు,

క్షేమం – నేను చాలాకాలం స్త్రీ పురుషుల కలయికను అసహ్యించుకునేదాన్ని – కాని ఇప్పుడు అందులో ఉన్న మధురిమను హాయిగా ఆస్వాదిస్తున్నాను. ఇన్నాళ్ళూ ఓపిక పట్టిన సోంబాబు నాకెలాగో నచ్చజెప్పి ఇందులోకి దించాడు. ఇక నాకు బయటికి రావాలని లేదు. నువ్వు కూడా బుద్ధితెచ్చుకుని సంసార సుఖానికి ద్వారాలు తెరిచి, నాలానే ధన్యురాలివి కావాలని మనసారా కోరుకుంటున్నాను. అక్కడికి వచ్చినప్పుడు గమనించాను. మీరిద్దరు అస్తమానూ కొట్లాడుకుంటున్నారని – శరీరాలు ఏకం అయితే మనసులు ఏకం అవుతాయి. స్వానుభవంతో చెప్తున్నాను. సంవత్సరం లోపులో కవల పిల్లలకు తల్లి కావాలన్న ప్రయత్నంలో ఉన్నాను. నా కవలవి గాబట్టి నువ్వూ అదే చేయాలి. ఇక ఉంటాను –

నీ చెల్లెలు

ఉత్తరం చదివాక ఏం మాట్లాడాలో తెలియలేదు రాంబాబుకి. 'అమ్మ ఎంత నంగనాచి' అనుకున్నాడు మనసులో.

''ఓహో బావగారికి నమస్కారాలు అని రాయలేదని కోపమా? సరేలెండి – సోంబాబు అదృష్టవంతుడు – నా చెల్లె చాలా మంచిది'' అంటూ లోపలికి వెళ్ళిపోయింది.

వీళ్ళెక్కడి 'డైజోగోటిక్ ట్విన్స్'రా బాబూ. ఒకతె ఎంతో అమాయకపు ముద్ద – రెండోది గడుగ్గాయి. భలే కవలలులే' అనుకున్నాడు రాంబాబు.

★